# డాక్టర్ వి. శైలజ కు ఔట్ స్టాండింగ్ ఎడ్యుకేటర్,సైంటిస్ట్ అవార్డు



**కావలి పెన్ పవర్ -మార్చి 29**

కావలి విక్రమ సింహపురి యూనివర్సిటీ కాలేజ్, లో జంతుశాస్త్ర సహ ఆచార్యులు డాక్టర్ వి. శైలజ కు ఔట్ స్టాండింగ్ ఎడ్యుకేటర్ సైంటిస్ట్ అవార్డు పొందారు. ఈ అవార్డు ను తమిళనాడు, కోయంబత్తూరు లో నేషనల్ ఫౌండేషన్ ఫర్ ఎంటర్ ప్రేనియర్ షిప్ డెవలప్మెంట్ వారు ప్రదానం చేశారు. శనివారం పిజి కేంద్రం లో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వీరారెడ్డి డాక్టర్ శైలజ కు ఈ అవార్డు ను అందజేశారు. ఈమె జంతు శాస్త్రము నందు 15 పుస్తకాలు రచించారు.70 పరిశోధనా పత్రాలు జాతీయ అంతర్జాతీయ జర్నల్స్ నందు ప్రచురించారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత డాక్టర్ శైలజ ను అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

పెన్ పవర్

నెల్లూరు | తిరుపతి | చిత్తూరు

## రైతులకు యాభై శాతం రాయితీ పై వ్యవసాయ యంత్రాలు పంపిణి చేసిన ఎమ్మెల్యే





**కావలి రూరల్– పెన్ పవర్ మార్చి 29**

రైతులను ప్రోత్సాహిస్తూ అండగా నిలిచే పార్టీ తెలుగుదేశం పార్టీ అని ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి అన్నారు. శనివారం ఎమ్మార్వో కార్యాలయం ఆవరణంలో ఉన్న వ్యవసాయ కార్యాలయం లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతులకు 50% రాయితీపై వ్యవసాయ యంత్రాలు పంపిణీ కార్యక్రమం వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా కావలి రూరల్ మండలనికి చెందిన 20 మంది రైతులకు 3,80,000 సబ్సిడీతో ట్రాక్టర్ల వ్యవసాయ యంత్రాలను అలాగే పదిమంది రైతులకు లక్ష 30 వేల రూపాయలు తో పైరు కు మందును పిచికారి చేసే పెట్రోల్ పంపులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతులకు ఎలాంటి సబ్సిడీ యంత్రాలు పంపిణీ చేయకుండా మోసం చేసిందన్నారు.. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం రోజుల్లోనే రైతులకు అండగా నిలిసిందన్నారు. అన్నదాతలను ప్రోత్సహిస్తూ అనేక విధాలుగా అభివృద్ధి పరుస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి రైతులందరూ కూడా రుణపడి ఉన్నారన్నారు. కావలి రూరల్ మండలంలో పార్టీలకతీతంగా ప్రతి ఒక్క రైతుకి సంక్షేమ పథకాలను అందజేస్తామన్నారు. ఇంకా ఎవరైనా రెండో విడతలో సబ్సిడీ యంత్రాల కోసం దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు. ఈరోజు ఇలాంటి మంచి పథకాలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రవేశ పెట్టడం రైతులకు ఒక వరం అన్నారు.. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పి. శ్రావణ్ కుమార్ , ఎంపీడీవో సిహెచ్ శ్రీదేవి, వ్యవసాయ శాఖ ఏడి నాగరాజు, ఏవో .ఏ లలిత, టిడిపి పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్ బాబు,, ఏగూరి చంద్రశేఖర్, పలువురు టిడిపి నాయకులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో ఘనంగా వార్షికోత్సవం, వేడుకలు



**కావలి రూరల్ పెన్ పవర్ మార్చి 29**

కావలి రూరల్ మండల పరిధిలోని రుద్రకోట వద్ద ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో ఉద్యోగ సాధకుల దినోత్సవం మరియు వార్షికోత్సవం, పూర్వ విద్యార్థుల దినోత్సవాన్ని ప్రిన్సిపాల్ డా ,,ఏ. సుశీల్ కుమార్ ప్రియా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డా. బాలకృష్ణన్ (చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్), శ్రీ రాజశేఖర్ (జనరల్ మేనేజర్ – హెచ్ఆర్), శ్రీ ఫైజుల్లాహ్ (అసిస్టెంట్ మేనేజర్ – ఇండోసోల్) మరియు శ్రీ ఎ. రామమోహన రావు (ప్రొప్రైటర్, శ్రీ శ్రీనివాస్ స్పన్ పైప్ ప్రైవేట్ లిమిటెడ్) హాజరయ్యారు. ఈ సందర్భంగా డా. బాలకృష్ణన్ మాట్లాడుతూ తయారీ రంగం ప్రాముఖ్యత మరియు సెమీ కండక్టర్ పరిజ్ఞానంపై విలువైన సమాచారాన్ని అందించారు. రాజశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులకు తమ సమీపంలో అనేక కంపెనీలు అభివృద్ధి చెందుతున్నాయని, అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎ. రామమోహన రావు మాట్లాడుతూ ప్రొద్దుటూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల పూర్వ విద్యార్థిగా, విద్యార్థులను కష్టపడి చదివి స్వంత పరిశ్రమలను స్థాపించేందుకు ప్రోత్సహించారు. అనంతరం, వివిధ కంపెనీల్లో ఉద్యోగాలు పొందిన విద్యార్థులకు వారి తల్లిదండ్రుల సమక్షంలో ఆఫర్ లెటర్లు పంపిణీ చేశారు. పూర్వ విద్యార్థుల దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వి. విజయన్ ( సూపరింటెండింగ్ ఇంజనీర్, ఏపీఎస్పీడీసీఎల్, నెల్లూరు) హాజరై, విద్యుత్ శాఖలో డిప్లొమా ఇంజనీర్ల ప్రాముఖ్యతను వివరించారు. అదేవిధంగా చేజర్ల శ్రీనివాసుల రెడ్డి (అసిస్టెంట్ ఇంజనీర్, ఏపీఎస్పీడీసీఎల్) డిప్లొమా విద్యార్థులకు రాబోయే ఉద్యోగ అవకాశాలను వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం ప్రతిభావంతులైన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది.

# తొమ్మిది నెలల్లో అధికారం చేపట్టిన పార్టీ తెలుగుదేశం

**పార్టీ ఆవిర్భావం నుండి పదిసార్లు ఎన్నికలు జరగగా ఆరుసార్లు అధికారం నాలుగుసార్లు ప్రతిపక్షం సాధించిన ఘనత టిడిపి దే.**





**ఉదయగిరి పెన్ పవర్– మార్చి 29**

స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ అనేక సంస్కరణలకు పురుడు పోసిందని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పేర్కొన్నారు. శనివారం దుత్తలూరు మండల కేంద్రంలోని దుత్తలూరు సెంటర్లో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం తెలుగుదేశం మండల నాయకత్వం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్, శ్రీమతి ప్రవీణ దంపతులు మరియు మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామి రెడ్డి హాజరయ్యారు. ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ జెండాను ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరించారు. టిడిపి జన్మదిన కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ 1982 మార్చి 29 తేదీ తెలుగువారి ఆత్మగౌరవం కోసం నటసార్వభౌముడు దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారు అన్నారు. పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల కాలంలోనే ఎన్టీఆర్ నాయకత్వంలో 294 అసెంబ్లీ స్థానాలకు గాను 202 స్థానాలను కైవసం చేసుకుని అఖండ విజయం సాధించింది అన్నారు. రెండు రూపాయలకు కిలో బియ్యం మహిళలకు పురుషులతో సమాన హక్కు వృద్ధులు వికలాంగులు వితంతువు పింఛన్లు



తదితర సంక్షేమ అభివృద్ధి పథకాలతో అనేక సంస్కరణలు తీసుకువచ్చిందన్నారు. అంతటి ఘన కీర్తి కలిగిన తెలుగుదేశం పార్టీ ఏర్పాటు చేసిన తర్వాత 10 సార్లు ఎన్నికలు జరగగా ఆరుసార్లు విజయం సాధించి అధికారం చేపట్టిందన్నారు. నాలుగు పర్యాయాలు ప్రజల పక్షాన ప్రతిపక్ష హోదాలో తమ గళం వినిపించిన పార్టీ తెలుగుదేశం అని అటువంటి పార్టీలో మనమందరం ఉండడం అదృష్టం అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో జాతీయ పార్టీగా అవతరించి మూడుసార్లు ప్రతిపక్షం మూడుసార్లు అధికారపక్షంలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తుందన్నారు. కనక ప్రతి ఒక్కరం క్రమశిక్షణతో మెలిగి పార్టీకి మంచి పేరు తేవడంతో పాటు ఉదయగిరి నియోజకవర్గాన్ని అగ్రగామిగా నిలుపుదామని పిలుపునిచ్చారు. టిడిపి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో, మండల కన్వీనర్ పేలపూడి వెంకటరత్నం, మాజీ ఎంపీపీ చికుర్తి రవీంద్రబాబు, మాజీ జెడ్పిటిసి సభ్యులు చీదర్ల మల్లికార్జున ,కాకర్ల మధుసూదన్ రెడ్డి ,మండవ మధు, అన్నపురెడ్డి చిన్న వెంగళరెడ్డి, కొండారెడ్డి ,వేలూరి హనుమంతు నాయుడు, యనమల చిన్న లింగాల నాగిరెడ్డి, శనివరపు వెంకటేశ్వర్లు, వేలూరు అంజయ్య నాయుడు, చిన్నపరెడ్డి పాముల సుబ్బరాయుడు, ఇతర ముఖ్య నేతలు అభిమానులు తదితరులు ఉన్నారు.

# కావలి టీడీపీ కార్యాలయంలో టిడిపి పార్టీ 43 ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు







**కావలి పెన్ పవర్ మార్చి 29**

కావలి ముసునూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి టిడిపి జెండాని ఎగరవేసి స్వర్గీయ నందమూరి తారక రామారావు కి ఘన నివాళులర్పించారు, కార్యాలయం వద్ద టిడిపి నేతలు,కార్యకర్తల సందడితో పండగ వాతావరణం నెలకొంది. ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ.. టీడీపీ కుటుంబ సభ్యులందరికీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు..కావలి నియోజకవర్గంలో పార్టీకి మద్దతుగా నిలుస్తున్న నాయకులకు,ప్రజలకు,అభిమానులకు నా ధన్యవాదాలు..టీడీపీ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకుంది.. ఆత్మగౌరవ నినాదంతో ఎన్టీఆర్ ముందుకెళ్లారు.. అన్న నందమూరి తారక రామారావు స్ఫూర్తి..రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, యువనేత నారా లోకేష్ ఆశీస్సులతో కావలి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తాను నేను ఆత్మ విశ్వాసంతో ముందుకు నడిచాను.. పార్టీ పెట్టిన 9 నెలల్లో అధికారంలోకి వచ్చిన ఏకైక పార్టీ టీడీపీనే.. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు భారీగా పాల్గొన్నారు. కావలి సెల్ఫీ ఐకాన్ సెంటర్లో ఉన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహం వద్ద టీడీపీ ఆవిర్భావ దినోత్సవం మొదటిగా కావాలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి గా వెలుగుందిన నందమూరి తారిక తారక రామారావు స్ఫూర్తిగా ఈరోజు నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో నారా లోకేష్ నాయకత్వంలో ప్రజలు ముందుకు సాగిపోతున్నారని తెలిపారు. కార్యక్రమంలో భారీ సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## బుడమగుంట లో రక్తదాన శిబిరం -గిరిజన కుటుంబాలకు వస్త్రదానం పంపిణీ

**కావలి పెన్ - పవర్ మార్చి 29.**

బుడమగుంట గ్రామంలో రెడ్ క్రాస్ జీవిత సభ్యులు పలక నందకుమార్ రెడ్డి, పులిమి మోహన్ రెడ్డిల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 16 మంది రక్తదానం చేశారు. కావలి రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ కె హరినారప రెడ్డి, కోశాధికారి ఆరికట్ల మధుసూదన్ రావు పాల్గొని రక్తదాతలను సత్కరించారు. అనంతరం గ్రామంలోని 45 గిరిజన కుటుంబాలకు చీర, దుప్పటి, లుంగీ, తువ్వాలు లతో కూడిన దుస్తుల కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ హరినారప రెడ్డి మాట్లాడుతూ, గ్రామం లో రక్తదానం చేసినవారిని అభినందించారు. ఆర్డీఓ మరియు రెడ్ క్రాస్ అధ్యక్షులు యం సన్నీ వంశీకృష్ణ సూచన మేరకు కావలి పరిసర ప్రాంతాలలో ఉన్న గిరిజన ( యానాది ) ప్రజలకు అండగా ఉంటూ, వారికి కనీస అవసరాలు, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జి




రామారావు, పి సాయికుమార్, రమేష్ రెడ్డి, సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు





**బ్యూరో రిపోర్టర్ పెన్ పవర్ నెల్లూరు– మార్చి 29**

తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవన్నీ పురస్కరించుకొని మనుబోలు మండలం అక్కంపేటలో ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి హాజరయ్యారు. ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారకరామారావు చిత్రపటానికి సోమిరెడ్డి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం పతాక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలకు ఆద్యుడైన నందమూరి తారక రామారావు టీడీపీని స్థాపించి 43 ఏళ్లు కావడం ఆనందంగా ఉంది అన్నారు. సామాజిక పింఛన్, పక్కా ఇళ్లు, రూ. 50కే హార్స్ పవర్ విద్యుత్, మహిళలకు ఆస్తిహక్కు, మండల వ్యవస్థ ఏర్పాటు తదితర ఎన్నో సంస్కరణలకు రూపకర్త ఎన్టీఆరే అన్నారు. టీడీపీ ఆవిర్భావం నుంచి ఒకే పార్టీలో కొనసాగడంతో పాటు మూడు తరాల నేతలైన నందమూరి తారక రామారావు, నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ బాబుతో కలిసి పనిచేసే అవకాశం నాకు దక్కడాన్ని అదృష్టంగా భావిస్తున్నానన్న సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల కోసమే
# తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించింది

### టిడిపి ఆవిర్భావ ముహూర్తం గొప్పది
### తెలుగు వారు ఉన్నంత కాలం టిడిపి ప్రజా హృదయాల్లో ఉంటుంది
### విజన్ ఉన్న పార్టీ తెలుగుదేశం మాత్రమే
### గత ఐదేండ్ల అరాచకాల నుంచి రాష్ట్రం ఇప్పుడిప్పుడే గాడిలో పాడుతున్నాం
### గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల





**గిద్దలూరు శనివారం మార్చి 29**

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గిద్దలూరు పట్టణంలోని "అన్న క్యాంటీన్" వద్ద తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా అశోక్ రెడ్డి మాట్లాడుతూ కందుకూరి వీరేశలింగం, గురజాడ అప్పారావు, పొట్టి శ్రీరాములు, అంబేద్కర్, జ్యోతిబాపూలే వంటి మహాశయులను స్ఫూర్తిగా తీసుకొని 1982లో ఇదే రోజున తెలుగుదేశం పార్టీని కీ. శే. నందమూరి తారక రామారావు స్థాపించారని రాజకీయం అంటే అధికారం అనుభవించడం కాదని, ప్రజలకు సేవ చేయడం అంటూ దేశ రాజకీయాలకు సంక్షేమ పాలన నేర్పారని బడుగు, బలహీన వర్గాల ప్రజలు కేవలం ఓటర్లుగా మిగిలిపోకుండా రాజకీయాలను శాసించే స్థాయికి వెళ్లాలి అంటూ.. ఇటు పార్టీలోనూ, అటు పాలనలోనూ పదవులు ఇచ్చారని ఆనాటి నుంచి నేటి వరకు తెలుగు ప్రజల ఖ్యాతి, అభ్యున్నతి లక్ష్యంగా, బీసీలకు సముచిత స్థానం కల్పిస్తుందని అశోక్ రెడ్డి పేర్కొన్నారు ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా తెలుగు ప్రజలు ఉన్నంతకాలం తెలుగుదేశం పార్టీ ప్రజాహృదయాల్లో అఖండ దీపం లావెలుగుతూ నిల్చిఉంటుందన్నారు. తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలు, మూలస్తంభాలన్నారు నేడు తెలుగుదేశం పార్టీ జెండా గ్రామ గ్రామాన , వాడ, వాడ రెపరెపలాడుతుందన్నారు .తెలుగుదేశం జెండాను ఒక ప్రముక్యత ఉందన్నారుజ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం ముహూర్తబలం ఎంతోగొప్పదన్నారు. ప్రస్తుత మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్ ఉన్నాలేదరని, ఫలితంగానే గత వైకాపా ఆరాచకపాలన నుండి రాష్ట్రాన్ని గాడిలో పెడుతూ అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెట్టిస్తున్నారని ,పేర్కొన్నారు. నిన్నటి రోజు గిద్దలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవీ బీసీలకు కేటాయించటమే అందుకు నిదర్శనమన్నారు.. తెలుగు ప్రజల సేవలో నిమగ్నమైన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఇక ముందు కూడా ఇదే అంకితభావంతో తెలుగు ప్రజల బంగారు భవిష్యత్తు కోసం కృషి చేస్తుందని, కులమతాలకు అతీతంగా తెలుగు ప్రజల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు జడ్పీటీసీ బుడతా మధుసూదన్ యాదవ్, పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేశా వలి, మండల అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, గిద్దలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య యాదవ్, పట్టణ కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, పట్టణ నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పొదిలిలో ఘనంగా తెలుగుదేశం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**పొదిలి, పెన్ పవర్, మార్చి 29**

పొదిలిలో శనివారం నాడు తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి ఈ వేడుకలను తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఎంతో అట్టహాసంగా నిర్వహించారు ఈ సందర్భంగా పట్టణంలోని పలు సెంటర్లలో గల తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, దివంగత రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు స్థానిక పాత బస్టాండ్ సెంటర్లో గల ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన భారీ కేక్ ను కట్ చేసి అందరికీ పంచి పెట్టారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, మాజీ సర్పంచులు కాటూరి వెంకటనారాయణ ప్రతాప్, డాక్టర్ స్వర్ణ గీత, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గునుపూడి భాస్కర్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మీగడ ఓబుల్ రెడ్డి, పొదిలి నగర పంచాయతీ విభాగపు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముల్లా కుద్దూస్, మాజీ ఎంపీటీసీ డాక్టర్ సయ్యద్ ఇమామ్ సా, జ్యోతి మల్లికార్జున, సామి రాజా, మహిళా నాయకురాలు సోమిశెట్టి శ్రీదేవి, షేక్ మెహ రున్నీసా బేగం, షేక్ షహనాజ్ బేగం తదితరులు పాల్గొన్నారు

## ఒంగోలు ఎంపీ మాగుంటను కలసిన దేశం నాయకులు



**పొదిలి, పెన్ పవర్, మార్చి 29**

ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డిని శనివారం నాడు మండల తెలుగుదేశం నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి ఇటీవల బైపాస్ సర్జరీ చేయించుకుని ఒంగోలుకు రావడం జరిగింది ఈ సందర్భాన్ని పురస్కరించుకొని దేశం నాయకులు ఆయనను కలసి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు ముందుగా ఆయనకు పూల బొకే అందజేసి తమ శుభాకాంక్షలు తెలియజేశారు ఎంపీ మాగుంటను కలసిన వారిలో రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి ఆవులూరి ఎల్లమంద, ఉప్పలపాడు సహకార సంఘం అధ్యక్షులు ఉలవ గోపి, జిల్లా టిఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ బాషా తదితరులు ఉన్నారు.

## తెలుగుదేశం పార్టీ పట్ల అభిమానం చాటుకున్న ఎండి గౌస్

**పొదిలి, పెన్ పవర్, మార్చి 29**

తెలుగుదేశం పార్టీ పట్ల తనదైన శైలిలో అభిమానాన్ని చాటుకున్నారు నాయకులు ఎండి గౌస్ తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం నాడు పట్టణంలోని నవాబ్ మిట్ట లోగల తన స్వగృహంపై తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవేసి తన అభిమానాన్ని చాటుకున్నారు ఈ సంఘటనను చూసిన పలువురు గౌస్ కు పార్టీ పట్ల ఉన్న అభిమానాన్ని కొనియాడారు.



## సెయింట్ మార్క్స్ స్కూల్ నందు ముందస్తు ఉగాది మరియు రంజాన్ పండుగ వేడుకలు





**పామూరు, పెన్ పవర్, మార్చి29**

ఈరోజు నుండి తెలుగువారికి తెలుగు సంవత్సరం ఉగాది రోజున ఉదయాన్నే నూతన సంవత్సర ధారణ చేస్తారని సెయింట్ మార్క్స్ స్కూల్ ప్రిన్సిపాల్ యం. జయకుమార్ తెలియజేశారు. శ్రీ విశ్వనామ నూతన తెలుగు సంవత్సరాది ఉగాది పండుగను పురస్కరించుకొని స్థానిక సెయింట్ మార్క్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇష్టమైన దైవానికి నూతన సంవత్సరం సుఖసంతోషాలతో ఐశ్వర్యాలతో ఉండాలని ప్రార్థన చేస్తారు. ఈ సంవత్సరం ఎలా ఉండబోతుందో తెలిపే 'పంచాంగ శ్రవణం' చేశారు. ఇందులో 12 రాశుల వారికి వారి జన్మ నక్షత్రాలు రాశులను బట్టి ఈ సంవత్సరం ఎలా ఉండబోతుందో తెలియజేస్తారు. ఉగాది పచ్చడిలో తీపి, చేదు,పులుపు, కారం, వగరు, ఉప్పు మొదలైన షడ్రుచుల కల బోతతో జీవితం కొనసాగాలని ఉగాది పచ్చడి ఇస్తారు. ఇందులో సాంప్రదాయంతో పాటు సైన్స్ కూడా కలగలిసే ఆరోగ్య సూత్రాలు కూడా ఉన్నాయని ప్రిన్సిపాల్ యం. జయకుమార్ తెలియజేశారు. ఉపాధ్యాయులకు విద్యార్థిని విద్యార్థులకు తల్లిదండ్రులకు పుర ప్రజలకు అందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు సోమవారం పవిత్ర రంజాన్ పురస్కరించుకొని ముస్లిం సోదరులకు ప్రిన్సిపాల్ యం. జయకుమార్ ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఉగాది శుభాకాంక్షలు తెలిపిన దారపనేని.



**పామూరు, పెన్ పవర్, మార్చి 29.**

కనిగిరి నియోజకవర్గ ప్రజలకు, తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ శ్రీ విశ్వా వసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. వేదాలను తస్కరించిన సోమకుడిని మత్స్యవతారంలో విష్ణువు సంహరించి, వేదాలను బ్రహ్మదేవుడికి అప్పగించిన సందర్భంగా ఉగాది ఆచరణలో కి వచ్చిందని పురాణాలు చెబుతున్నాయన్నారు. ఉగాది పండుగ అంటే తెలుగువారి పండుగ అని, ఉగాది పచ్చడిని తిని కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతారు అన్నారు. ఉగాది అంటే యుగానికి ఆరంభం, ఇది కాస్త కాలక్రమేణ ఉగాదిగా మారింది. ఒక్కో ఏడాది వచ్చే ఉగాదిని ఒక్కో పేరుతో పిలుస్తారు. అంటే ఆ సంవత్సరం పేరుతో ఉగాది పండుగగా మారింది. ఈ ఏడాది అంటే క్రోధి నామ సంవత్సరం మార్చి 29న ముగుస్తుంది. ఆ తరువాత నుండి మార్చి 30 నుంచి శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ప్రారంభం అవుతుందని, పురాణాలు చెబుతున్నాయని దారపనేని పేర్కొన్నారు.

## ఘనంగా 43 వ జెండా ఆవిర్భావ దినోత్సవం వేడుకలు
### బేస్తవారిపేట మండల టిడిపి అధ్యక్షులు సోరెడ్డి మోహన్ రెడ్డి



**బేస్తవారిపేట, పెన్ పవర్ మార్చి 29:**

రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు మరియు గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముత్తుముల అశోక రెడ్డి ఆదేశాల మేరకు శనివారం తెలుగుదేశంపార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బేస్తవారిపేట పార్టీ జెండా వద్ద తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు సమక్షంలో లో పార్టీ జెండా ఆవిష్కరణ ఆవిష్కరించి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా బేస్తవారిపేట మండల అధ్యక్షుడు సో రెడ్డి మోహన్ రెడ్డి ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం అనేది తెలుగు జాతి గర్వానికి, స్వాభిమానానికి ప్రతీక. 1982 మార్చి 29న నందమూరి తారక రామారావు స్థాపించిన ఈ పార్టీ, తెలుగు ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంతో పాటు రాష్ట్ర అభివృద్ధికి బీజం వేసిన గొప్ప సంస్థ అని పేర్కొన్నారు. నందమూరి తారక రామారావు పెట్టిన పార్టీ ఆంధ్రుల ఆత్మ గౌరవాన్ని నిలబెడితే,నారా చంద్రబాబు నాయుడు పార్టీ కి పునాదుల నుండి బలాన్ని చేకూర్చారని కొనియాడారు.ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగువారికి గుర్తింపు తెలియజేసారు.ఈ రోజు మనం 43 సంవత్సరాల సుదీర్ఘ ప్రస్థానాన్ని గుర్తు చేసుకుంటున్నామనీ.నారా చంద్రబాబు నాయుడు దూర దృష్టితో రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తోందనీ అన్నారు.ఈ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి, ప్రజల సంక్షేమానికి కృషి చేయాలని కోరుకుంటున్నాను. కార్యక్రమంలో బేస్తవారిపేట మండల మరియు టౌన్ టిడిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు ప్రజలు తదితులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీకి ప్రజల ఆశీస్సులున్నాయి
### ఆంధ్రప్రదేశ్ టెక్నాలజి సర్వీసెస్ కార్పోరేషన్ మాజి చైర్మేన్ మన్నేరవీంద్ర

**ఆర్ సి ఇన్ చార్జీ యర్రగొండపాలెం పెన్ పవర్ మార్చి 29**

రాష్టంలో దిగజారిన రాజకీయాలను ప్రక్షాళన చేసి, రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికోసం,పేద ప్రజల సంక్షేమం కోసం నందమూరి తారకరామరావు తెలుగుదేశం పార్టిని స్దాపించారని, తెలుగుదేశం పార్టికి ప్రజల మద్దతు ఆశీస్సులున్నాయని ఆంధ్రప్రదేశ్ టెక్నాలజి సర్వీసెస్ కార్పొరేషన్ మాజి చైర్మేన్ ప్రముఖ వైధ్యులు మన్నే రవీంద్ర అన్నారు. తెలుగుదేశం పార్టీ 43వ అవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తెలుగుదేశం పార్టి అంటే ప్రజలకు నమ్మకం ఉందని ఎన్టీఆర్ తర్వాత అంతటి మంచి పరిపాలన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అందిస్తున్నారని అన్నారు.కూటమిప్రభుత్వం తొమ్మిది నెలలోనే రాష్ట్ర అభివృద్ధికి పాటుపడిందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజిమార్కెట్ యార్డుచైర్మేన్ చేకూరి ఆంజేనేయులు,మాజీ మండలపార్టి అధ్యక్షులు షేక్ జిలాని,వడ్రముడి లింగయ్య,పెద్దారవీడు మాజి మండలపార్టి అద్యక్షులు వెన్న వెంకటరెడ్డి,మురారిపల్లి పార్టినాయకులు పోతిరెడ్డిరమణారెడ్డి,త్రిపురాంతకం నాయకులు ఊట్ల సీతారామయ్య,మేకలబాదరయ్య,తదితరులు పాల్గొన్నారు.



## సకల శుభాలకు నాంది ఉగాది
### ఉగాది శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ముత్తుముల



**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 29**

సకల శుభాలకు నాంది ఉగాది అని గిద్దలూరు ఎమ్మెల్యే, ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. షడ్రుతువులు..షడ్రుచుల సమాహారం ఉగాది అన్నారు..చారిత్రక ప్రకారం బ్రహ్మదేవుడు సృష్టిని ప్రారంభించినదీ, శాలివాహనశకం ప్రారంభమైనదీ, శ్రీ మహావిష్ణువు మత్స్యావతరాన్ని ధరించినదీ, శ్రీరామచంద్రుడికి పట్టాభిషేకం జరిగినదీ, ధర్మరాజు కిరీట ధారణ చేసినదీ ఉగాది రోజుననేనని పురాణాలు చెప్పుచున్నాయన్నారు. తెలుగు సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిభింబించేలా , సుఖ సంతోషాలతో పండుగ జరుపుకోవాలని అశోక్ రెడ్డి ఆకాంక్షించారు. విశ్వవసునామ సంవత్సరంలో గిద్దలూరు నియోజకవర్గ ప్రజలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ఆయన అభిలషించారు సుఖ సంతోషాలతో, ఆయురా రోగ్యాలతో, సిరి సంపదలతో ప్రజలందరూ జీవించాలని కోరుకుంటూ నియోజకవర్గ ప్రజలకు అశోక్ రెడ్డి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

# తెలుగువారి ఆత్మ గౌరవం, అభివృద్ధి కోసం టీడీపీ ఆవిర్భవించింది.

పార్టీ స్థాపించి అన్న ఎన్టీఆర్ సమాజంలో విప్లవాత్మక మార్పులకు నాంది పలికారు.

43 ఏళ్ల నుంచి ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని పార్టీ నిలబడిందంటే అది కార్యకర్తల త్యాగ ఫలమే.

కార్యకర్తలకు ఏ కష్టమొచ్చినా, చంద్రబాబు, లోకేష్ అండగా నిలుస్తున్నారు-మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి.





**పొన్నలూరు పెన్ పవర్ మార్చి 29**

తెలుగువారి ఆత్మ గౌరవం, అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిందని పార్టీ స్థాపనతో అన్న ఎన్టీఆర్ సమాజంలో విప్లవాత్మక మార్పులకు నాంది పలికారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా శనివారం నాడు పొన్నలూరులో మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి టీడీపీ జెండా ఆవిష్కరించి కార్యకర్తలతో కలసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసం టీడీపీ ఆవిర్భవించిందని పార్టీ స్థాపనతో అన్న ఎన్టీఆర్ సమాజంలో విప్లవాత్మక మార్పులకు నాంది పలికారు. దేశంలో మొదటిసారి పేదవారి సంక్షేమం గురించి ఆలోచించిన మానవతావాది ఎన్టీఆర్. మధ్యాహ్న భోజన పథకం, 2 రూపాయలకే కిలోబియ్యం పథకం, సింగిల్ విండో విధానం, ఆస్తిలో స్త్రీలకు వాటా హక్కు, పేదలకు పక్కా ఇళ్ళు, వృద్ధాప్య పించన్లు, జనతా వస్త్రాల పంపిణీ, పటేల్–పట్వారీ వ్యవస్థ రద్దు, పద్మావతీ విశ్వవిద్యాలయం ఏర్పాటు, మహిళల కోసం విద్యాసంస్థలు, విద్య మరియు ఉద్యోగాల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని సంక్షేమం, అభివృద్ధి పదంలో నడిపిస్తున్నారు అని అన్నారు. ఆ మహనీయుడు పెట్టిన పార్టీ 43 ఏళ్ల నుంచి ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని పార్టీ నిలబడిందంటే అది కార్యకర్తల త్యాగ ఫలమే అని కార్యకర్తలకు ఏ కష్టమొచ్చినా, చంద్రబాబు, లోకేష్ అండగా నిలుస్తున్నారు అని తెలుగువారు ఎక్కడున్నా నెం.1 గా ఉండాలన్నదే చంద్రబాబు, టీడీపీ సిద్ధాంతం అని అన్నారు.దళితుల్ని రాష్ట్రపతి, లోక్ సభ స్పీకర్ చేసిన ఘనత టిడిపిదేనన్నారు. రాష్ట్రంలో పేదరికాన్ని అంతం చేసేందుకు ఉగాది నాడు పి 4 పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభిస్తారని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అనుమోలు సాంబశివరావు నీటి సంఘం అధ్యక్షులు మండవ ప్రసాద్ మాజీ ఎంపీపీ కొండ్రగుంట శ్రీనివాసులు కర్ణ కోటిరెడ్డి మాజీ సర్పంచ్ పల్లపోతు ప్రసాద్ వెంకట నారాయణ మండవ మురళి మన్నెం రమణయ్య గంధం స్వప్న మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## మోపాడులో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**కందుకూరు పెన్ పవర్, మార్చి 29**

మండలంలోని మోపాడు గ్రామంలో 43 వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోపాడు గ్రామ పార్టీ అధ్యక్షులు తోకల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సమాజమే దేవాలయం – ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో ఏర్పడిన తెలుగుదేశం పార్టీ అంచలంచెలుగా ఎదుగుతూ దేశ రాజకీయాలను శాసించే స్థాయికి ఎదగడం సంతోషంగా ఉందన్నారు. ఏఆశయాలతో నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారో ఆ ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బడుగు బలహీన వర్గాల ప్రజలకు అన్ని రంగాలలో అవకాశాలు కల్పించడం ద్వారా అభివృద్ధి చెందుతున్నారన్నారు. అంతకుముందు నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మండలం తెలుగు యువత అధ్యక్షులు రావుల రవి, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## గుర్రంవారిపాలెం లో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**కందుకూరు పెన్ పవర్, మార్చి 29**

పట్టణంలోని గుర్రం వారి పాలెం లో టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు టిడిపి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలను ఆదుకునేందుకు తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిందని అన్నారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆశయాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కొనసాగిస్తున్నారని అన్నారు. అనంతరం కేక్ కట్ చేసే అందరికి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు, ఉప్పుటూరి శ్రీనివాసులు, తానికొండ శ్రీనివాసులు, తానికొండ రవి, మధిర మధు, స్థానిక టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బద్దిపూడి గ్రామంలో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం




**ఉలవపాడు పెన్ పవర్, మార్చి 29:**

విశ్వవిఖ్యాత నటసార్వ భౌమ నటరత్న నందమూరి తారకరామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవం వేడుక మండలంలోని బద్దిపూడి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. బద్దిపూడి గ్రామ టిడిపి సీనియర్ నాయకులు కూనం బ్రహ్మానంద రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాలు కన్నులపండుగగా జరిగాయి. కార్యక్రమానికి గ్రామస్థులు, పల్లె వాసులు వందలాదిగా తరలివచ్చారు. జై టిడిపి, జై ఐయన్ ఆర్, జై వేమిరెడ్డి అనే నినాదాలతో తెదేపా జెండాను ఆవిష్కరించారు. కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశానుసారం బ్రహ్మానంద రెడ్డి గ్రామస్థులకు అల్పాహారం ఏర్పాటు చేసి స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ.. తెలుగువారి ఆత్మ గౌరవం కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలిపారు. పేదలు, బడుగుల కోసం నందమూరి తారకరామారావు అహర్నిశలు శ్రమించారని అన్నారు. అదే బాటలో సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ బాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నడుస్తున్నారని చెప్పారు. ఎమ్మెల్యే ఇంటూరి, ఎంపీ వేమిరెడ్డి ఇరువురు నేతల సహకారంతో కందుకూరు నియోజకవర్గం వెలిగిపోనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే నియోజకవర్గంలో వేల కోట్ల అభివృద్ధికి బాటలు పడ్డాయని వివరించారు. కార్యక్రమంలో బద్దిపూడి గ్రామ టిడిపి నాయకులు బండి తిరుపతిరెడ్డి, తెల్లబాటి ఆది నారాయణ గౌడ్, తన్నీరు అంకమ్మ రాజు, కూనం తాతిరెడ్డి, సందీప్ రెడ్డి, దమ్ము రవి, బల్లికుర వేణు, పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎనిమిలేటర్లకు ముగిసిన శిక్షణ తరగతులు

పొదుపు సంఘాల సభ్యుల జీవనోపాధి యాక్షన్ ప్లాన్ అమలుకు ఎనిమిలేటర్ల నియామకం.

ఒక్కొక్క ఎనిమిలెటర్ ఐదు లేక ఆరు గ్రూపులలోని సభ్యుల వివరాలను సేకరించాలి -కొమరోలు ఏటీఎం రఘునాధ బాబు.




**కొమరోలు పెన్ పవర్ మార్చి 29.**

2025 –26 ఆర్థిక సంవత్సరానికి పొదుపు సంఘాల లోని గ్రూపుల సభ్యుల జీవనోపాధిపై యాక్షన్ ప్లాన్ తయారు చేయుటకు నియమించిన ఎనిమిలేటర్ల శిక్షణ తరగతులు శనివారంతో ముగిశాయి. శనివారం కొమరోలు లోని వెలుగు కార్యాలయంలో రెండవ బ్యాచ్ ఎనిమిలేటర్లకు శిక్షణ తరగతులు నిర్వహించారు . కొమరోలు ఏపిఎం రఘునాధ బాబు ఎనిమిలేటర్లకు శిక్షణ ఇచ్చారు .ఆ సందర్భంగా రఘునాధ బాబు పెన్ పవర్ ప్రతినిధితో మాట్లాడుతూ, 2025- 26 ఆర్థిక సంవత్సరానికి పొదుపు సంఘాల లోని సభ్యుల జీవనోపాధిపై యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసి వారి కుటుంబ ఆర్థిక అవసరాలను గుర్తించేందుకు ఎనిమిలేటర్లను నియమించామని ఆయన తెలిపారు .పొదుపు సంఘాలలో సభ్యులుగా ఉండి కనీస విద్యార్హత పదవ తరగతి పాస్ అయి ఉండాలని ఉన్నత విద్యారత ఉన్నవారికి ప్రాధాన్యత ఇస్తామని , పొదుపు సంఘాలలోని యువతులను ఎనిమిలేటర్లుగా నియమించేందుకు వివోఏలు గుర్తించారని తెలిపారు .ఒక్కొక్క ఎనిమిలెటర్ ఐదు లేదా ఆరు గ్రూపులలోని సభ్యుల వివరాలను సేకరించవలసి ఉన్నదని ,సదరు కార్యక్రమం ఏప్రిల్ నెల ఏడో తేదీలోగా సేకరించాలని, సేకరిస్తున్న సమాచారాన్ని ఎప్పటికప్పుడు నిర్ణయించిన యాప్ ద్వారా నమోదు చేయాలన్నారు. నియమించబడిన ఇనిమిలేటర్లు శిక్షణ తరగతులు ముగిసిన వెంటనే పొదుపు సంఘాల లోని సభ్యుల ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల సమాచారం ,వారి ఆర్థిక అవసరాలను గుర్తించవలసి ఉన్నదని ఆయన చెప్పారు. కొమరోలు మండలంలో 1045 పొదుపు సంఘాల గ్రూపులు ఉన్నాయని ఏటీఎం రఘునాథ బాబు తెలిపారు. శిక్షణ తరగతుల కార్యక్రమంలో ఏపీఎం రఘునాథ్ బాబుతో పాటు కొమరోలు మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సుబ్బమ్మ వెంకటసుబ్బమ్మ కొమరోలు కమ్యూనిటీ కోఆర్డినేటర్ జక్కుల స్వప్న వివో ఏలు ఎనిమిలేటర్లు పాల్గొన్నారు.

## అదుపుతప్పి మోటార్ బైక్ బోల్తా- ఒకరి గాయాలు



**కొమరోలు పెన్ పవర్ మార్చి 29.**

వేగంగా వెళుతున్న మోటార్ బైక్ బోల్తా పడిన ప్రమాదంలో కొమరోలు మండలం తాటిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన టి తిరుమలయ్య కు గాయాలైన సంఘటన శుక్రవారం రాత్రి జరిగింది. పోలీసులు, 108 సిబ్బంది అందించిన సమాచారం మేరకు కొమరోలు మండలం తాతిరెడ్డి పల్లె గ్రామానికి చెందిన తిరుమలయ్య తన మోటార్ బైక్ పై శుక్రవారం సాయంత్రం గిద్దలూరు కు వెళ్లి పనులు ముగించుకొని రాత్రి ఇంటికి వస్తుండగా, కొమరోలు గ్రామం వెలుపల అతని మోటార్ బైక్ అదుపు తప్పి బోల్తా పడింది. ఆ ప్రమాదంలో తిరుమలయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. రక్తసిక్తమై పడి ఉన్న తిరుమలయ్య సమాచారాన్ని ఆ దారిన వెళ్లే ప్రయాణికులు ఎస్సై నాగరాజు సమాచారం అందించారు. వెంటనే ఎస్ఐ నాగరాజు ప్రమాద స్థలానికి చేరుకొని క్షతగాత్రునికి ప్రధమ చికిత్స చేసి 108 వాహనానికి సమాచారం అందించారు .తిరుమలయ్య దగ్గర ఉన్న సెల్ ఫోన్ ఆధారంగా అతని కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. 108 సిబ్బంది సంఘటన చేరుకుని తిరుమలయ్యను తమ వాహనంలో గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన తిరుమలయ్యకు ప్రధమ చికిత్స చేసి 108 వాహనానికి సమాచారం అందించడంతో పాటు తమకు కూడా సమాచారం అందించి మానవత్వం చాటుకున్న కొమరోలు ఎస్సై నాగరాజుకు తిరుమలయ్య అతని కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## ఆక్స్ ఫర్డ్‌లో ఘనంగా ముందస్తు ఉగాది వేడుకలు





**కందుకూరు పెన్ పవర్, మార్చి 29**

పట్టణంలోని స్థానిక పామూరు రోడ్ లోని బిఆర్ ఆక్స్ఫర్డ్ ఒలంపియాడ్ స్కూల్ నందు శనివారం ముందస్తుగా శ్రీ విశ్వా వసు నామ సంవత్సర ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర రావు మాట్లాడుతూ.. షఢ్రుచుల సమ్మేళనమే ఉగాది అని, అదేవిధంగా మన జీవితం కూడా షఢ్రుచుల సమ్మేళనం అని ఈ కొత్త సంవత్సరంలో మీరు తలపెట్టిన ప్రతి పనిలోనూ విజయం సాధించాలని కోరుకుంటూ విద్యార్థినీ,విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు ముందుగా ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యాసంస్థల డైరెక్టర్ జి.బాల భాస్కర రావు మాట్లాడుతూ ఆంగ్ల సంవత్సరాదికి ఎలా ప్రాముఖ్యతనిస్తున్నామో అంతకంటే ఎక్కువ ప్రాముఖ్యత తెలుగు వారి తొలి సంవత్సరాది అయిన ఉగాది కి ఇవ్వాలని మన సంస్కృతులను సంప్రదాయాలను భావితరాలకు తెలియజేయాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీ,విద్యార్థులు సాంప్రదాయ వస్త్రధారణలతో అలరించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్ బి. నరేంద్రబాబు, పాఠశాల డీన్, ప్రిన్సిపాల్స్,విద్యార్థినీ, విద్యార్థులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పందలపాడు ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కందుకూరు పెన్ పవర్, మార్చి 29**

మండలం లోని పందలపాడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు గ్రామ పార్టీ అధ్యక్షులు కూనం సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మొదటిగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు , ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం పార్టీ జెండాను ఎగురవేసిన తర్వాత కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే మాట్లాడుతూ సమాజమే దేవాలయం – ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో



ఏర్పడిన తెలుగుదేశం పార్టీ అంచలంచెలుగా ఎదుగుతూ దేశ రాజకీయాలను శాసించే స్థాయికి ఎదగడం సంతోషంగా ఉందన్నారు. ఏఆశయాలతో నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారో ఆ ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బడుగు బలహీన వర్గాల ప్రజలకు అన్ని రంగాలలో అవకాశాలు కల్పించడం ద్వారా అభివృద్ధి చెందుతున్నారన్నారు. ఎన్టీఆర్ ఆలోచన విధానాలను ముందుకు తీసుకెళ్లడంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు , జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు ఐటి శాఖ , మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి లోకేష్ బాబు సఫలీకృతులయ్యారని మోషే అన్నారు. కందుకూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ముందు వరుసలో ఉన్నారని , తెలుగుదేశం పార్టీని కందుకూరు నియోజకవర్గంలో బలోపేతం చేయడానికి శాయశక్తుల కృషి చేస్తున్నారని మోషే ప్రశంసల వర్షం కురిపించారు. పందలపాడు గ్రామంలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయడం కోసం కొత్త , పాత తేడాలేకుండా పార్టీ నాయకులను మరియు కార్యకర్తలను కలుపుకొని పోయి సాయశక్తుల పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కంజుల రామచంద్రారెడ్డి , కంజుల రంగారెడ్డి , కూనం శ్రీనివాసులురెడ్డి , కూనం శింగారెడ్డి , కంజుల కృష్ణారెడ్డి , వర్ల నరేష్ , వర్ల రాజేష్ బాబు , వర్ల పేతురు , గోచిపాతల దావీదు , గోచిపాతల ప్రకాశం , కన్నెదారి బ్రహ్మనాయుడు , కన్నెదారి మాల్యాద్రి , మాలె కృష్ణారెడ్డి , కందుకూరి శ్రీనివాసులు , గౌడపేరు జాను , కంజుల బ్రహ్మారెడ్డి , కంజుల వెంకటరెడ్డి , వర్ల అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ లక్ష్యం

- నియోజకవర్గ అభివృద్దే నా ధ్యేయంగా పనిచేస్తా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి







**దొనకొండ మార్చి 29 పెన్ పవర్**

మండలంలో టీడీపీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు దర్శి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఎన్ టి ఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి, తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం తెలుగుదేశం పలు కార్యక్రమాలలో చలివేంద్రాలను ఏర్పాటు చేసి కేకు కట్ చేసి అనంతరం ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తానని ధైర్యం అందించారు. నియోజకవర్గ అభివృద్ధి నా లక్ష్యమని, ఈ 9 నెలల కాలంలోనే గత 5 సంవత్సరాలు లేని అభివృద్ధి చేసి చూపించామని కార్యకర్తలకు తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గిద్దలూరులో స్టూడెంట్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో విభిన్న వర్గాల విద్యార్థుల కోసం ఇఫ్తార్ ఆత్మీయ సమావేశం




**గిద్దలూరు, పెన్ పవర్ మార్చి 28**

మత సామరస్యాన్ని ప్రోత్సహిస్తూ, పరస్పర అవగాహనను పెంపొందించేందుకు స్టూడెంట్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో శనివారం గిద్దలూరులో విభిన్న వర్గాల విద్యార్థుల కోసం ప్రత్యేక ఇఫ్తార్ విందు నిర్వహించారు. అన్ని మతాలకు చెందిన వారు ఈ కార్యక్రమంలో పాల్గొని మతసహిష్ణుతకు నిదర్శనంగా నిలిచారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్ ఐ ఓ జాతీయ కార్యదర్శి డాక్టర్ రోషన్ మొహిద్దిన్ మాట్లాడుతూ భారతదేశం విభిన్న వర్గాల ఐక్యతతో వీరాజిల్లే పూల తోట లాంటిదని ,భిన్నత్వంలో ఏకత్వం ఈ దేశపు ఆత్మ అన్నారు..ఎస్ఐఓ 42 సంవత్సరాల నుండి దేశ విద్యార్థి యువకుల్లో నైతిక విలువలను పెంపొందించి , వారిని దేశం గర్వించే పౌరులు గా తయారు చేసే కృషి లో నిమగ్న మైందన్నారు ఉపవాస దీక్ష కేవలం ముస్లింల ఆరాధన విధానం కాదని ,క్రైస్తవ హైందవ ధార్మిక గ్రంథాల్లో కూడా ఈ ఆదేశాలు ఉన్నాయని శ్లోకాలతో సహా వివరించారు పవిత్ర ఖురాన్ అవతరించిన రమజాన్ మాసం ఆసాం తం పుణ్యప్రదమైన మాసం అన్నారు ..ఖురాన్ సందేశం యావత్ మానవాళికి దైవం పంపిన చివరి సందేశం అన్నారు.దేవుడి ఏకత్వం, పరలోకపు విశ్వాసం వైపుకు పవిత్ర ఖురాన్ పిలుస్తుందని తెలిపారు.. ప్రపంచ ప్రజలందరి మార్గదర్శకత్వం ఇందులోనే ఉందని, ఈ గ్రంథం అందరికీ అనుసరణీయం అని పేర్కొన్నారు.ప్రకాశం జిల్లా ఎస్ఐ ఒ అధ్యక్షులు ఖాలిద్ అహ్మద్ మాట్లాడుతూ ఉపవాసం విశిష్టతను, ఆరాధనల ప్రాముఖ్యతను వివరించారు.. అనంతరం ఎస్ ఐ ఓ స్థానిక అధ్యక్షులు ఫయాజ్ వందన సమర్పణచేశారు. తదుపరి అన్ని వర్గాల విద్యార్థులు యువకులు సామూహిక ఉపవాస విరమణ ఇఫ్తార్ లో పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో ముస్లిం క్రైస్తవ హిందూ సోదరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నేటి నుండే విశ్వావసు నామ సంవత్సరం

నేడే ఉగాది పర్వదినం
నూతన పంచాంగ ప్రారంభం
శ్రీక్రోది నామ సంవత్సరం కు వీడ్కోలు
విశ్వావసు సంవత్సరానికి ఆహ్వానం





**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 29**

నూతన తెలుగు సంవత్సరం విశ్వావసు నామ సంవత్సరం మార్చి 30 ఆదివారం నుంచి ప్రారంభం కానుంది. ఇది కలియుగం 5,127 సంవత్సరం, 28 మహాయుగం, ఏడవ మన్వతరం , బ్రహ్మ 51 సంవత్సరంలోని మొదటి రోజు. ఇప్పటికీ ఈ సృష్టి జరిగి 216 కోట్ల సంవత్సరాల పైనే అయ్యింది. హిందూ క్యాలెండర్ ప్రకారం, ప్రతి సంవత్సరానికి ఒక పేరు ఉంటుంది, ఈ సంవత్సరాల పేర్లు 60 సంవత్సరాల కాల చక్రాన్ని అనుసరించి మళ్ళీ మళ్ళీ వస్తాయి.

బ్రహ్మకల్పం ప్రారంభమైన మొదటి ఉగాది ప్రభవ.తెలుగు సంవత్సరాలు ఎలా పుట్టాయి?. పేర్ల వెనకవున్న పురాణ కథనం తెలుసుకుందాం!! తెలుగు సంవత్సరాల వెనుక పురాణాల్లో ఒక కథ ఉందని వేదపండితులు వివరిస్తున్నారు. బ్రహ్మ మానస పుత్రుడు నారద మహాముని ఓసారి విష్ణు మాయ వల్ల స్త్రీగా మారి రాజును పెళ్లాడాడు. ఈ దంపతులకు 60 మంది సంతానం జన్మించారు. ఆ రాజు తన సంతానంతో కలిసి ఓ యుద్ధంలో పాల్గొంటే.. అప్పుడు ఆ 60 మంది సంతానం యుద్ధంలో మరణిస్తారు.. తన పిల్లలు మరణాన్ని తట్టుకోలేని స్త్రీ రూపంలో ఉన్న నారదుడు విష్ణువుని ప్రార్థించగా విష్ణువు కరుణించి.. నీ పిల్లలు 60 సంవత్సరాలుగా కాలచక్రంలో తిరుగుతుంటారు అని వరమిచ్చాడట. అవే మన తెలుగు సంవత్సరాలుగా ప్రస్తుతం వాడుకలో ఉన్నాయని పౌరాణిక కథనం ద్వారాతెలుస్తుంది.

ఆధ్యాత్మిక సంబంధ కథనం మనం సౌరమానంలో జీవిస్తున్నాం ఏదైనా బిందువు దగ్గర నుంచి చుట్టు తిరిగితే 360 డిగ్రీలు పూర్తవుతుంది. కేంద్రం నుంచి మనిషి గమనిస్తే ముందు 180 డిగ్రీలు వెనక 180 డిగ్రీలూ అన్నమాట, వెనక వున్న గతం 180 డిగ్రీలూ గతం నిలబడిన రేఖ వర్తమానం ముందున్నవి భవిష్యత్ సూచకాలు. కృత, త్రేతా, ద్వాపర యుగాలకంటే కలియుగం లో మానవ ఆయుర్దాయం పడిపోయి కేవలం 120 సంవత్సరాలకు వచ్చిందట. అందుకే 60 ఏళ్ళు పూర్తవగానే సగం జీవితం పూర్తయ్యిందని గుర్తుచేస్తూ లోక సంబంధ విషయాలు పూర్తిచేసు కొమ్మని షష్టిపూర్తి ఉత్సవంగా చేస్తారు. అంటే మిగిలిన 60 ఏళ్ల తరువాతి తరాలకు మార్గదర్శనం చేస్తూ ఆధ్యాత్మిక చింతనలో బ్రతకాలని చెప్పకనే చెప్తున్నారన్నమాట.2025 విశ్వావసు నామ సంవత్సరం. హిందు సంవత్సరాలలో ఇది 39 ది.

**విశ్వావసు ఎవరు?**

విశ్వావసు 6000 గంధర్వులలో ఒక గంధర్వుడు. గంధర్వులు మంచి గాయకులు, నృత్యకారులు, సంగీతకారులు మరియు మంచి సౌందర్యవంతులు. అప్సరసులలో సహగమనం చేస్తూ ఉంటారు. విశ్వావసు తన తపస్సుతో బ్రహ్మ దేవుని నుంచి అమరత్వం సిద్ధించుకున్నాడు. ఆ తరవాత అతను అహంకారంతో ఇంద్రుని మీద దాడి చేసి, ఇంద్రుని క్రోధానికి గురియైనాడు. ఇంద్రుడు తన వజ్రాయుధంతో విశ్వాసుని చేతులని, తొడలని శరీరంలో తోసివేశాడు. దానితో విశ్వాసుడు చేతులు, తొడలు లేని వికృత రూపం పొందాడు. తన తప్పు తెసుకున్న విశ్వాసుడు ఇంద్రుని వేడుకున్నాడు. ఇంద్రుడు కరుణించి, తనికి రెండు పొడవైన చేతులతో పాటు, పొట్టపై భుజించుటకు వీలుగా ఒక నోటిని ఇచ్చాడు. అలా విశ్వాసుడు కబంధుడై అరణ్యంలో జీవించాడు. అతను భయంకరమైన ఈ రూపం ధరించి వనాలలో ఉండే మునులను భయపెట్టుతూ వచ్చాడు. ఇలా చేస్తూండగా ఒకసారి స్థూలశిరుడనే మహాముని తటస్థపడి, " నీకి రూపమే శాశ్వతంగా ఉండిపోవు గాక !". అని శపించాడు. అప్పు డీ కబంధుడు మునికి క్షమాపణ చెప్పుకుని శాప విముక్తి ఎలాగని అడిగాడు. “ఎప్పుడు రాముడు అడవికి వచ్చి, నీ చేతులు నరికి నీకు దహనక్రియలు చేస్తాడో అప్పుడు నీకు యథారూపం వస్తుంది,” అని ముని చెప్పి వెళ్ళిపోయాడు.

**విశ్వావసుడి శాప విమోచనం**

శ్రీరాముడు, లక్ష్మణుడు సీతను వెతుకుతూ అరణ్యంలో సంచరిస్తూ ఉండగా విచిత్ర రూపంలో ఉన్న ఓ రాక్షసుడు రామలక్ష్మణులకు ఎదురయ్యాడు. అతనికి తల, మెడ, కాళ్ళు లేవు. ఉదరం- అంటే కడుపు భాగంలో మాత్రం ఓ పెద్ద నోరుంది. ఊరువుల ప్రదేశంలో రెండు ఉగ్రనేత్రాలున్నాయి. అతని బాహువులు మాత్రం ఎనిమిది యోజనాలవరకు విస్తరించి ఉన్నాయి. అటువంటి రాక్షసుడు ఒక్కసారిగా రామలక్ష్మణులను తన హస్తాలతో బంధించి గుప్పిట్లో బిగించాడు. దీనికే “కబంధ హస్తం” అనే నానుడి ఉన్నది. భయకరమైన నోటిని తెరిచి వారిని ఆరగించబోతుండగా రాముడు కుడి చేతిని, లక్ష్మణుడు ఎడం చేతిని నరికివేయడంతో ఆ రాక్షసుడు నేలకు ఒరిగాడు. తనని గాయపరిచింది రాముడు అని తెలుసుకుని కబంధుడు ఎంతో సంతోషించాడు. కబంధుడు తన వృత్తాంతం తెలిపి తనకి అంత్యక్రియలు నిర్వహించమని శ్రీరాముడిని కోరగా, రాముడి అతని కోరిక మీరా అలానే చేస్తాడు. కబంధుడు తన పూర్వ గంధర్వ రూపం సంతరించుకుంటాడు. ఆ విశ్వావసు నామమే హిందు సంవత్సరాలలో ఒకటి.

శాస్త్రాల ప్రకారం, “ఉగ” అంటే నక్షత్ర గమనం లేదా జన్మ, ఆయుష్ అనే అర్థాలు కూడా ఉన్నాయి. వీటికి ఆది ఉగాది. అంటే విశ్వంలోని జీవకోటి రాశుల ఆయుష్షుకు తొలి రోజు ఉగాది. ఇంకో కథనం ప్రకారం, ‘యుగం’ అంటే రెండు లేదా జంట అని అర్థం. ఉత్తరాయణ, దక్షిణాయణాల మధ్య సంయుతం యుగం(ఏడాది)కాగా, ఈ యుగానికి ఆది ఉగాది అవుతుందని పండితులు చెబుతున్నారు. అంతేకాదు ఉగాది నుంచే వసంత బుుతువు ప్రారంభమవుతుందని. పురాణాల ప్రకారం, ఛైత్ర మాసం శుక్ల పక్షం శుద్ధ పాడ్యమి తిథి నాడు అంటే ఉగాది రోజున సృష్టి ప్రారంభమైనట్లు పండితులు చెబుతారు. వేదాలను తస్కరించిన సోమకుడిని హతమార్చి మత్స్యావతారంలో ఉండే విష్ణువు వేదాలను బ్రహ్మ దేవుడికి అప్పగించిన శుభ తరుణ పురస్కారంగా విష్ణువు ప్రీత్యర్థం “ఉగాది”ఆచరణలోకి వచ్చిందని చాలా మంది నమ్ముతారు. ఛైత్ర శుక్ల పాడ్యమి తిథి నాడే ఈ విశాల ప్రపంచాన్ని బ్రహ్మదేవుడు సృష్టించినట్లు పండితులు చెబుతారు. అందుకే సృష్టి ఆరంభానికి సంకేతంగా ఉగాది పండుగను జరుపుకుంటారు.

ఉగాది పండుగ వేళ శిశిర బుుతువుకు వీడ్కోలు పలికి.. వసంత బుుతువుకు స్వాగతం పలుకుతాం. ఈ సమయంలోనే చెట్లు చిగురించడం ప్రారంభమవుతాయి. కోయిల రాగాలు వినిపిస్తాయి. తెలుగు వారి నూతన సంవత్సరం కూడా ఉగాది నుంచే ప్రారంభమవుతుంది. అందుకే దీన్ని తెలుగు వారి తొలి పండుగ అంటారు. ఈ పవిత్రమైన రోజున రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉగాది పండుగను ఘనంగా జరుపుకుంటారు. ఉదయాన్నే తలస్నానం చేసి, ఇంటిని మామిడాకులతో అలంకరించి, కొత్త బట్టలు ధరించి, ఉగాది పచ్చడితో దినచర్య ప్రారంభిస్తారు.

ఉగాది అంటే అందరికీ టక్కున గుర్తొచ్చేది ఉగాది పచ్చడి. ఆరు రుచుల కలయికతో ఉండే ఈ పచ్చడి తెలుగు వారందరికీ ఎంతో ప్రత్యేకం. తీపి, కారం, పులుపు, వగరు, చేదు, ఉప్పు అనే షడ్రుచుల కలయిక జీవితంలో ఎదురయ్యే కష్ట సుఖాలు, మంచి, చెడుల గురించి వివరిస్తుందని. ఈ పచ్చడిలో చెరకు, అరటిపండ్లు, మామిడికాయలు, వేపపువ్వు, చింతపండు, జామకాయలు, బెల్లం వంటి వాటిని తప్పనిసరిగా వాడతారు. అదే విధంగా ఉగాది రోజునే పంచాంగ శ్రవణం, గోపూజ, ఏరువాక ఆచారాలను పాటిస్తారు.

# ఏప్రిల్ 1వ తేదీన సామాజిక పెన్షన్ పంపిణీ ఏర్పాట్లు పూర్తి

**5514 మంది పెన్షన్ దారులకు పంపిణీకి 2,47,24,000 రూపాయలు కేటాయింపు.**

**బ్యాంకుల ద్వారా నగదు డ్రా చేసి సిబ్బందికి పంపిణీ చేసిన గ్రామ సచివాలయాల కార్యదర్శులు.**

**ఏప్రిల్ ఒకటవ తేదీ ఉదయం ఏడు గంటల నుంచి సామాజిక పెన్షన్లు పంపిణీ.**

**గ్రామ సచివాలయాల సిబ్బంది ద్వారా ఇంటింటికి పెన్షన్ పంపిణీ -కొమరోలు ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి.**

**కొమరోలు పెన్ పవర్ మార్చి 29**



కొమరోలు మండలంలోని సామాజిక పెన్షన్ దారులకు ఏప్రిల్ నెలకు సంబంధించి పెన్షన్లు పంపిణీ చేసేందుకు శనివారం నాటికి ఏర్పాట్లు పూర్తి చేసామని కొమరోలు ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి తెలిపారు .శనివారం ఆయన ఎంపీడీవో కార్యాలయంలో పెన్ పవర్ ప్రతినిధితో మాట్లాడుతూ ,కొమరోలు మండలంలోని 14 గ్రామ పంచాయతీల పరిధిలో ఏప్రిల్ మాసానికి సంబంధించి5,514 మంది కి వృద్ధాప్యపు, వితంతువు, వికలాంగులు, మంచానికి పరిమితమై ఉన్న వికలాంగులకు సామాజిక పెన్షన్లు పంపిణీ చేయవలసి ఉన్నదని ఆయన తెలిపారు. ఆ మేరకు ప్రభుత్వం2,47,24,000 రూపాయలను కొమరోలు మండలానికి కేటాయించి మంజూరు చేసింది అన్నారు. ఆదివారం సాధారణ సెలవు దినంతో పాటు సోమవారం రంజాన్ పండుగ సందర్భంగా ప్రభుత్వం సెలవు ప్రకటించినందువల్ల, శనివారం నాడే గ్రామ సచివాలయాల కార్యదర్శులు తమ బ్యాంకు ఖాతాలలో జమ అయిన మొత్తాలను డ్రా చేసి గ్రామ సచివాలయాల సిబ్బందికి పంపిణీ చేశార న్నారు .ఆ మేరకు గ్రామ సచివాలయ సిబ్బంది డబ్బును జాగ్రత్త పరుచుకుని ఏప్రిల్ నెల ఒకటవ తేదీ మంగళవారం ఉదయం 7 గంటల నుంచి ఇంటింటికి వెళ్లి సామాజిక పెన్షన్లను పంపిణీ చేస్తారని ఆయన చెప్పారు. కావున మండలంలోని సామాజిక పెన్షన్ దారులు ఒకటవ తేదీ సామాజిక పెన్షన్లను పొందాలని ఎంపీడీవో మస్తాన్వలి కోరారు. సామాజిక పెన్షన్ పంపిణీలో, సామాజిక పెన్షన్లు పొందడంలో ఎలాంటి ఇబ్బంది కలిగితేనా వెంటనే తనను సంప్రదించాలని ఆయన గ్రామ సచివాలయాల సిబ్బందిని, సామాజిక పెన్షన్ దారులను కోరారు.

## ఫాతిమా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పేద మహిళలకు చీరలు, పంపిణీ



**గిద్దలూరు పెన్ పవర్ మార్చ్ 29**

గిద్దలూరు పట్టణంలోని ఫాతిమా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రంజాన్ పండుగను పురస్కరించుకుని పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. సంస్థ అధ్యక్షులు నంద్యాల ఖాసింవలి పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని పండగ పూట పేదలు సంతోషంగా పండగ జరుపుకోవాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. పేదలైన 60 మంది మహిళలకు చీరలు పంపిణీ చేసినట్లు ఆయన చెప్పారు. ఈకార్యక్రమంలో దండు హుస్సేనయ్య, నంద్యాల ఖాదర్ బాషా, దూదేకుల దస్తగిరి, నంద్యాల బాబా ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

# బేస్తవారిపేట మండల వైయస్సార్ సిపి అధ్యక్షుడు ఆవుల శ్రీధర్ రెడ్డికి ఘన సన్మానం.

**బేస్తవారిపేట, పెన్ పవర్ మార్చి 29:**



బేస్తవారిపేట మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులుగా నియమితులైన ఆవుల శ్రీధర్ రెడ్డి కి ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని ఎంపీపీ వేగినాటి హోసూరారెడ్డి అధ్యక్షతన శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బేస్తవారిపేట మండల పరిషత్ అధ్యక్షులు వేగినాటి ఓసూరారెడ్డి మాట్లాడుతూ కూటమి నాయకులు కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని వైయస్సార్సీపి కార్యకర్తలకు అండగా నిలబడదామన్నారు.కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలోనే ప్రజలలో పూర్తి వ్యతిరేకత మూటకట్టుకుందన్నారు .ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు సూపర్ సిక్స్ హామీల అమలు చేయకపోగా చిన్నపాటి ఉద్యోగులను తొలగించి వారి పొట్ట కొట్టింది అన్నారు. ఆవుల శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరినీ కలుపుకొని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. నాకు ఈ పదవి రావడానికి సహకరించిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, జిల్లా పార్లమెంటు నియోజకవర్గం సమన్వయకర్త చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డికి, గిద్దలూరు నియోజకవర్గ సమన్వయకర్త కుందూరునాగార్జున రెడ్డికి బేస్తవారిపేట ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మండలంలోని వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అవును శ్రీధర్ రెడ్డిని శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి జిల్లా ఉపాధ్యక్షులు వెన్న భాస్కర్ రెడ్డి నియోజకవర్గ పంచాయతీరాజ్ వింగ్ అధ్యక్షులు మల్లెల శేఖర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు కాజామియా, వైయస్ఆర్సీపీ సీనియర్ నాయకులు టీవీఎస్పి శర్మ, పెరుమారెడ్డి ఈశ్వర్ రెడ్డి,మండల మాజీ అధ్యక్షులు కొండా రఘునాథరెడ్డి, సొసైటీ మాజీ అధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి మండలంలోని ఎంపీటీసీలు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.